సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,22 మార్చి 2024

12 నెలల పిఎఫ్ వెంటనే చెల్లించాలి

- బకాయి పిఎఫ్ కోసం ఆందోళనకు సిద్ధం అవుతున్న మెస్ వర్కర్స్

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు వేడివేడి భోజనం తయారుచేసి వడ్డించే మెస్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం వై.శంకర్ అధ్యక్షతన జిజిహెచ్‌లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ హాజరై మాట్లాడుతూ జిజిహెచ్ లో మెస్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ 12 నెలల నుంచి కట్టవలసిన పిఎఫ్ ను కట్టకుండా ఎగ్గొట్టాలని చూస్తున్నారని దీనిపై వెంటనే అధికారులు కలగచేసుకోవాలని కోరారు. 12 నెలల కాలం నుంచి చెల్లించవలసిన పిఎఫ్ బకాయి దాదాపు పది లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఈనెల 31వ తేదీ నుంచి జిజిహెచ్ మెస్‌వర్కర్స్ కాంట్రాక్టర్ గడువు పూర్తవుతుందని ఏప్రియల్ 1వ తేదీ నుంచి కొత్త కాంట్రాక్టర్ బాధ్యతలు తీసుకుంటారని అన్నారు. ప్రస్తుతం ఇప్పుడున్న కాంట్రాక్టర్ తమ కాంట్రాక్టు ముగియక ముందే కార్మికులకు చెల్లించవలసిన పిఎఫ్ బకాయిని చెల్లించాలని అన్నారు. ఒకవేళ కాంట్రాక్టర్ గాని పిఎఫ్ చెల్లించకపోతే జిజిహెచ్ అధికారులు, జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్‌కి రావలసిన బిల్స్ మొత్తం నిలుపుదల చేసి కార్మికులకు కట్టవలసిన పీఎఫ్ ను కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులంతా పిఎఫ్ బకాయి విషయమై దశలవారీ ఆందోళన చేపట్టడానికి సిద్ధపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఏడుకొండలు, వీరబాబు, శ్రీను, భద్రరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

- లింగ నిర్ధారణకు ఎవరు సహకరించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- జిల్లాలో మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : గర్భం ధరించడానికి ముందుగాని, గర్భం ధరించిన తర్వాత గాని పుట్టబోయే బిడ్డలింగ ఎంపిక నిర్ధారణను ఎవరు సహకరించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో "పిసిపిఎన్‌డిటియాక్ట్",ఏసిటీ,మాతృ మరణాలు,శిశు మరణాలుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డా.మాధవీలత మాట్లాడుతూ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ చేయు సామర్థ్యం ఉన్న ఏ యంత్ర పరికరాలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. సంబంధిత గర్భిణీకి గాని,ఆమె బంధువులకు గానీ పుట్టబోయే బిడ్డ లింగ వివరాలను వెల్లడించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు మొదటి సారి ఉల్లంఘించిన వైద్యులు,నిపుణులు, ఇతరులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. తదువరి అదే విధమైన ఉల్లంఘనకు పాల్పడే వారికి యాభై వేల రూపాయల జరిమానాతోబాటు ఐదేళ్ల జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగిన, అడగమని ప్రోత్సహించిన మరియు చెప్పిన వారికి మొదటి తప్పుకు చట్టప్రకారం 3 సం.లు జైలు శిక్ష మరియు 50 వేలు జరిమానా విధించడం జరుగుతుందని, మరల ఇదే నేరం చేసినట్లైతే 5 సం.లు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. వైద్యులు కూడా ఈ నేరాన్ని చేసినట్లు రుజువైతే వారి వైద్య పట్టా భారత వైద్య మండల్ నందు మొదటి తప్పుకు 5 సం.లు నిలిపివేయబడుతుందని, అదే తప్పు మరలా చేసినట్లయితే పూర్తిగా సర్టిఫికెట్ రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అబార్షన్స్ ఎక్కువగా జరుగుతున్న ప్రైవేట్ హాస్పిటల్ గుర్తించి వాటిపై సమగ్ర విశ్లేషణ రిపోర్టు అందించాలని కోరారు.

లింగ నిర్ధారణ కార్యక్రమాలకు పాల్పడుతున్న స్కానింగ్ కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లు నిర్వహించ రాదని స్కానింగ్ సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మరియు ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వివాహ వయస్సు పై గ్రామస్థాయిలో సమావేశాలునిర్వహించి బాల్యవివాహాలను అరికట్టాలని తెలియజేశారు. రాజమండ్రి ఇన్నిసు పేట అర్బన్ ఏరియా ఆసుపత్రి పరిధిలో ఆడపిల్లల జనన సంఖ్య తక్కువగా నమోదు ఉందనిఇందుకు సంబంధి విచారణచేసినివేదిక అందజేయాల న్నారు. జిల్లాలో ఇప్పటివరకు సంతాన సాఫల్య కేంద్రాలు 11 ఉన్నాయని,మరో6సెంటర్లకు అనుమతులు మంజూరు చేయడంజరిగిందన్నారు. జిల్లాలో మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు,వైద్యులు,వైద్యసిబ్బందిపటిష్టమైన ముందస్తుప్రణాళికతో గర్భందాల్చిన నాటి నుంచిశిశువు జన్మించేంతవరకు మహిళలకు ముందస్తు సూచనలతో పాటు వైద్య సేవలు అందించాలన్నారు. మాతృ మరణాలు శిశు మరణాలు సంభవిస్తేసంబంధితఅధికారులపైచర్యలు తీసుకోవడం జరుగుతుందనికలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కే. వెంకటేశ్వర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా . సనత్ కుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రాజకుమారి, జిల్లా ఎంపీసీడీఎస్సార్ కమిటీ సభ్యులు , ప్రభుత్వ ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్యులు,రాజమహేంద్రవరం, కొవ్వూరు ఉప జిల్లా వైద్యాధికారులు డా,.శ్రీహరి, డా సంధ్య డా హరి చంద్ర ప్రసాద్,డా.మౌనిక , డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ జి.వసంత లక్ష్మి,వైద్యఆరోగ్య సిబ్బందిపాల్గొన్నారు.

వంతల రాజేశ్వరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

- చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి - మండల తెలుగుదేశం పార్టీ

ఎటపాక, మేజర్న్యూస్ : రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయకుడు పునరాలోచన చేసి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి టికెట్ తప్పనిసరిగా ఇవ్వాలి అని ఎటపాక టీడీపీ మండల నాయకులు టీడీపీ అధినేత కోరారు. వంతల రాజేశ్వరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి అని ఎటపాక టీడీపీ నాయకులు మేడారం సమ్మక్క, సారాలమ్మ దేవతలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి రంపచోడవరం నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి ఎంతో కష్టపడి పని చేశారని, పార్టీ అధికారంలో లేకపోయినా నిత్యం ప్రజలతో ఉండి, ప్రజల కోసం ఎంతో కష్టపడి పనిచేసిన వ్యక్తి వంతల రాజేశ్వరి అని, ముఖ్యంగా వరదల సమయంలో ముంపు మండలాల్లో పర్యటించి అందరితో కలిసి ఉంటూ, ప్రజల్లో గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన వ్యక్తి వంతల అని, టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి వంతల అని, అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వకపోవడం బాధకారం అని వారు అన్నారు. వంతల రాజేశ్వరి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే రంపచోడవరం నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని వారు తెలిపారు. వంతల రాజేశ్వరికి టికెట్ ఇచ్చేవరకు పోరాడుతాము అని వారు తెలిపారు.రాష్ట్రంలో టీడీపీపార్టీ గెలుపు ఖాయమని, వైసీపీ పాలనలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు సైకో జగన్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్తారని, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు రైతు అధ్యక్షులు కానూరి బులెబ్బాయి, టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్, గౌరీదేవి పేట సర్పంచ్ ఉలవల శివకనకరాజు, టీడీపీ నాయకులు, బాచినేని శ్రీకాంత్, మువ్వా రాము, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పనికి తగిన ప్రతిఫలం

-మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు

వి.ఆర్.పురం,మేజర్న్యూస్ : పనికి తగిన ప్రతిఫలం దక్కడం అందులో ఏజెన్సీఅల్లూరి సీతా రామరాజు జిల్లా, వడ్డిగూడెం గ్రామ నివాసి భారతీయ జనతాపార్టీ క్రియాశీలక సభ్యులు కడుపు రాజు, పి.ఎం.విశ్వ కర్మ జిల్లా సభ్యులుగా నామినేట్ కావడం,ఎంతో సంతోషం గా ఉందని వడ్డిగూడెం గ్రామస్తులు ముత్యాల రామారావు అన్నారు.గురువారం వడ్డిగూడెం గ్రామంలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించడం జరిగిందని ఆయన అన్నారు.భారతీయజనతా పార్టీ కోసం,క్రియాశీలకంగా పనిచేయడం పార్టీ గుర్తించడం, అభినందనీయమని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో ఉన్నతమైన పదవులురావాలని ఆయన ఆకాంక్షించారు .ఈసన్మాన కార్యక్రమంలో బొర్ర నరేశ్ కుమార్,ముత్యాల సిద్దు, మాజీ సోసైటీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్, పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎస్పీ సమావేశం

కాకినాడ,మేజర్న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతోజిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీల ప్రతినిధులకు పోలీసు శాఖ నుండి కావాల్సిన వివిధ అనుమతులను సువిధ యాప్ ద్వారా పొందే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందని , ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో జిల్లా పోలీసు యంత్రాంగానికి విధిగా అందరూ సహకరించాలని ఎస్పీ కోరడం జరిగింది. హాజరైన ప్రతినిధులు వెలిబుచ్చిన వివిధ ఎన్నికల సంబంధ సందేహాలను ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ నివృత్తి చేశారు.శాంతియుతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ నుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, దీనికై అందరూ సహకరించాలని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

నిత్యం జిల్లా పోలీసు కార్యాలయ కంట్రోల్ రూంకు అనుసంధానం కాబడిన ఫోన్ నంబర్లకు ఎన్నికల ఫిర్యాదులు చేయవచ్చని అందుకు తగిన విధంగా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలియజేసి హాజరైన ప్రతినిధుల వివిధ సందేహాలను ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ నివృత్తి చేశారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం వేంకటేశ్వర వాసవి నిత్య అన్నదాన ట్రస్ట్ వాడపల్లి వారి తరుపున చైర్మన్ శిఘాకొళపు శివరామ సుబ్రహ్మణ్యం రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జేసి తేజ్ భరత్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజక వర్గ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రూరల్ ఆర్వో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు.గురువారం రాజమండ్రి రూరల్ మండలం నందు కోలమూరు గ్రామ పంచాయతీలో ప్యాక్ సొసైటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెం-40ను అధికారులతో కలిసి జేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జేసి తేజ్ భరత్ మాట్లాడుతోలమూరు గ్రామ పంచాయతీ సచివాలయం-1 నందు వున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరతి సంఘం భవనంలో ఉన్నటువంటి 40 వ పోలింగ్ స్టేషన్ నెం-40 కేంద్రాన్ని పరిశీలించ డమైనదన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద బూత్ స్థాయి అధికారి పేరు, ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలని, ఆమేరకు అక్కడ గోడపై ప్రస్ఫుటంగా కనిపించేలా పేయింట్ చెయ్యాలని ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలని సజావుగా నిర్వహించే క్రమంలో పలు పోలింగ్ స్టేషన్ లను పరిశీలిస్తూ కోలమూరు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్-40 ను సందర్శించడం జరిగిందన్నారు. సందర్శన సమయంలో పోలింగ్ స్టేషన్ బూత్ స్థాయి అధికారి కె. నిఖిత తో మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ లో ఉండవలసిన కనీస అవసరాలను, ఇతర సౌకర్యాలను ఏ విధముగా ఏర్పాటు చేస్తున్నమో వివరించడం జరిగింది. ఈ పొలింగ్ కేంద్రం పరిధిలో 85 ఏళ్లు దాటిన ఓటర్లు, 40 శాతం పైబడిన ఓటర్ల వివరాలు సేకరించి, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకి అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హోం ఓటింగు కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలన్నారు.ఈ పర్యటనలో తహసీల్దార్ వై.కె.వి.అప్పారావు జిల్లా సహకార సంఘం అధికారి వై.ఉమా మహేశ్వరరావు, బిఎల్‌వో కే.నిఖిత తదితరులు ఉన్నారు.

మే 16 నుండి 22 వరకు ఏపి ఈఏపిసిఈటి-2024 పరీక్షలు

కాకినాడ,మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసిఈటి)-2024 పరీక్షలను మే 16వ తేదీ నుండి మే 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏపి ఈఏపిసెట్-2024 ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. ఏపి ఈఏపిసెట్ పరీక్షలను మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే13వ తేదీనుండి19వతేదీవరకు నిర్వహించాల్సి ఉండగా మే 13వ తేదీన రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా మే 16వ తేదీ నుండి మే 22వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ఏపి ఈఏపిసెట్-2024 పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 47 మరియు హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్, సికింద్రాబాద్‌లలో రెండు సెంటర్లు మొత్తం 49 రీజనల్ సెంటర్లలో నిర్వహిస్తామన్నారు. మే 16, 17 తేదీలలో అగ్రికల్చర్ మరియు ఫార్మశీ విభాగాలకు పరీక్షలు నిర్వహిస్తామని, మే 18 నుండి 22వ తేదీ వరకు ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మే 18 మరియు 19వ తేదీలలో రోజుకు ఒక సెషన్ చొప్పున పరీక్షలను నిర్వహిస్తామని, మిగిలిన రోజులలో రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏపి ఈఏపిసెట్-2024 పరీక్షలకు సంబంధించి మొదటి సెషన్ ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు మరియు రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30గంటల నుండి 5.30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఏపి ఈఏపిసిఈటి కన్వీనర్&ఇన్‌ఛార్జి డిఏపి ప్రొ.కె.వెంకటరెడ్డితెలిపారు. https://cets/apsche.ap.gov.in/EAPCET/Eapcet/EAPCET_HomePage.aspx లింక్ ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తులను పూరించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ లేదా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్లలో గాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించవచ్చునని కన్వీనర్ తెలిపారు.

రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

-ప్రిన్సిపాల్ డా.రామచంద్ర ఆర్.కె. విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు పంపిణీ

-పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు అనుభవాన్ని, పోటీ తత్వాన్ని పెంచుకుంటారని చెప్పారు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ ఫ్యూచరస్కేప్స్ - ది హిందూ యంగ్ వరల్డ్ వారు గురువారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ కళాశాల (అ)లో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. రాజమండ్రి మరియు చుట్టుపక్కల ఉన్న వివిధ పాఠశాలల నుండి 120 మందికి పైగా విద్యార్థులు సబ్-జూనియర్, జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో మరియు ప్రాంతీయ-స్థాయి ఫైనల్స్‌లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజమండ్రి ప్రభుత్వ కళాశాల (అ) ప్రిన్సిపాల్ డా. రామచంద్ర ఆర్.కె. గెలుపోటములతో సంబంధం లేకుండా అనుభవాన్ని పొందడం, తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవడం వంటి విలువను నొక్కి చెబుతూ పోటీల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఓటమి ఎదురైనప్పటికీ విద్యార్థులు తమ ఉత్సాహాన్ని కొనసాగించాలని, అదే సమయంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లల కళాత్మక ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని ప్రభుత్వ కళాశాల (అ), 1.2 లక్షల పుస్తకాలతో కూడిన లైబ్రరీతో పాటు ప్రయోగశాల సౌకర్యాలతో సహా విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ముఖ్యంగా, ఈ కళాశాల బ్రిటీష్ వలసరాజ్యాల కాలంలో దక్షిణ భారతదేశంలో స్థాపించబడిన మూడు సంస్థలలో ఒకటిగా ఉందని, లెజెండరీ ఆర్టిస్ట్ దామెర్ల రామారావు రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో చదివారని గుర్తు చేసుకున్నారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే ప్రాంతీయ స్థాయి విజేతలకు డాక్టర్ రామచంద్ర జ్ఞాపికలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సీతామహాలక్ష్మి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సయ్యద్ ఫర్హా యస్రూన్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె.పి.బి.ఎల్. సరోజ, సిహెచ్ రామారావు, ఎ. రామకృష్ణ, కె. లక్ష్మీపార్వతి తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ లెక్చరర్ డా%శ్రీశ్రీ% రాజ భూషణం ఎస్, . ది హిందూ రీజినల్ హెడ్ ఐ.వి.ఎస్. పార్థసారథి, ది హిందూ అసిస్టెంట్ మేనేజర్ దుర్గా మల్లేశ్వరావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు వంశీధర్, ది హిందూ పత్రిక అనంత విశ్వనాథ్ జి కూడా పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

-ప్రైవేట్ ఆపరేటర్లకు హెచ్చరిక

-తహసీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్

వి.ఆర్.పురం,మేజర్న్యూస్ :రైతులు, ప్రజలు ఎవరైనా క్రెడిట్ కార్డుతోడబ్బులువిత్‌డ్రా! చేయడానికి మీవద్దకు వస్తే మభ్యపెట్టి, మోసాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని వరరామ చంద్రాపురం,తహసీల్దార్& ఎగ్జిక్యూటివ్‌మేజిస్ట్రేట్‌సయ్యద్ మౌలానా ఫాజిల్, మినీ,ఏ.టి.ఎం,ప్రైవేట్ ఆరేటర్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం,తన చాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అమాయకులైన గిరిజన ప్రజలు,రైతులు, క్రెడిట్ కార్డుతోడబ్బులు విత్‌డ్రా చేయడానికివచ్చినప్పుడునిజాయితీగా వ్యవహరించాలని, సూచించారు.అమాయకులుకథానిమోసం చేయడానికి ప్రయత్నిస్తే,చర్యలుతీసుకుంటామని హెచ్చరిం చారు.మాటలతో మభ్యపెట్టి మోసాలకుపాల్పడితే క్రిమినల్ చర్యలేనని హెచ్చరించారు. ఈసమా వేశంలో రెవిన్యూ డిపార్ట్మెంట్, ఆర్.ఐ.రామకృష్ణ, మినీ,ఏ.టి.ఎం, ప్రైవేట్ ఆఫరైటర్స్ తదితరులు హాజరయ్యారు.

కోడిపందాలపై దాడి

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : మండలంలోని వసంతవాడ ఆత్రేయపురం గ్రామాలలోకోడిపందాలుఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. వసంతవాడ కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.900 లు, ఆత్రేయపురంలో కోడిపందాలు ఆడుతున్న ఒకరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.600 లు స్వాధీన పరుచుకున్నారు.కొంతమంది పారిపోగా వారందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్. శ్రీనివాసు తెలిపారు.

ఎన్నికలకు ముందే వైసీపీ ఖాళీ

- ముమ్మిడివరంలో టీడీపీ లోకి భారీగా చేరికలు

అమలాపురం,మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు ముందే ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ ఖాతా ఖాళీ అవుతోందని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి అన్నారు.టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు అధ్యక్షతన పట్టణంలోని తాడి నర్సింహారావు నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లవారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబాలు మూకుమ్మడిగా టీడీపీలో చేరాయి. వారందరికీ కండువాలు వేసిన హరీష్ బాలయోగి.. సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... వైసీపీ ప్రజావ్యతిరేక పాలనకు చేరికలే నిదర్శనమని తెలిపారు. టీడీపీలో చేరినవారంతాసీనియర్ నాయకుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై గడగడపకు వెళ్లి, ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ.రామకృష్ణకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఏ.రామకృష్ణ సిద్ధాంత వ్యాసం "ఫ్లూయిడ్ ఫ్లో అండ్ హీట్ ట్రాన్స్‌ఫర్ అనాలిసిస్ ఆఫ్ మైక్రోఛానల్ హీట్ సింక్స్ అండర్ యూనిఫాం అండ్ నాన్-యూనిఫాం హీట్ లోడ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఏ.రామకృష్ణ తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జెఎన్‌టియుహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ (యుసిఇహెచ్) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఏ.వి.సీతారామరాజు మరియు ఏలూరు జిల్లా ఏలూరులోని రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.మురళీధర రావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఘనంగా చినశోభనాద్రి జయంతి

కాకినాడ, మేజర్‌న్యూస్ : దేవాదాయశాఖకు చెందిన కాకినాడ పెద మార్కెట్ లోని శ్రీ బంగారు చినశోభనాద్రి సత్రం వ్యవస్థాపకులు శోభనాద్రి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. సత్రం ఈఓ అడబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ధార్మిక భవన్ సూపరింటెండెంట్‌లు కే.నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.
శోభనాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాదాపు 10 వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు. పలువురుకి వస్త్రదానం చేశారు. దాత స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డి ఫనీంద్రకుమార్, ఈఓలు సి.హెచ్.విజయభాస్కర రెడ్డి,వడ్డాది సత్తిబాబు, కాళ్లకూరి సుబ్రహ్మణ్యం, కే.తిరుమల రవితేజ, యెర్రా వెంకటేశ్వరరావు, సూర్య నారాయణ రాజు, భాగవతుల వెంకటరమణ మూర్తి, సోమరాజు, వేణు, ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ కందుల దుర్గేష్ తదితరులు హాజరయ్యారు.

ప్రకటనల జారీకి 48 గంటల ముందు అనుమతి తప్పనిసరి

-ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రదర్శన, రేడియోలో ప్రసారం కోసం ముందస్తు అనుమతి ఉండాలి

-జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలత

రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ : మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ రానున్న సార్వత్రిక ఎన్నికల లో ఎంతో బాధ్యతాయుతమైన బాధ్యతలు నిర్వహించడం, ప్రచార సారుప్యత పైన ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం కలెక్టర్ అధ్వర్యంలో "ఎమ్ సీ ఎమ్‌సీ " కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని అనుసరించి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ మాధ్యమాల్లో ప్రచారం చెయ్యడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యంగా మూడు అంశాల గురించి ఎమ్ సీ ఎమ్ సి కమిటి దృష్టి పెట్టడం చాలా కీలకం అన్నారు. అనుమతి తీసుకుని ప్రచురించిన, ముందస్తుగా అనుమతి లేకుండా ప్రచురించిన, రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ఇచ్చిన ఫిర్యాదులకు చెంది ప్రింట్ మీడియా లో ప్రకటనలు , ఎలక్ట్రానిక్ మీడియా లో , సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వాటినీ గమనించాల్సి ఉంటుందన్నారు. ఆయా ప్రకటనలు, ప్రచార అంశాలు చెల్లింపు వార్తలు, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ఉల్లంఘన, ఖర్చుల వివరాలు ఆయా బృందాలకు నివేదికలను అందచెయ్యాల్సి ఉంటుందనీ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కనీసం 48 గంటల ముందుగా అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని మాధవీలత పేర్కొన్నారు. ఆమేరకు నిర్ణీత ఫారం - ఏ ద్వారా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకున్న తదుపరి, సంభందిత పత్రాలు అందచేయాలన్నారు. ఎమ్ సి ఎమ్ సీ ఆధ్వర్యం లో పరిశీలనా చేసి ధృవ పత్రం ఆయా అభ్యర్థుల పేరుమీద జారీ చేస్తారని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేసే ప్రకటనలు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని తెలియ చేశారు. ప్రసారం చేసే వీడియో కంటెంట్‌లను గుర్తించడానికి, కంటెంట్‌లను నిశితంగా పరిశీలించి నిర్ధారణ చెయ్యడం, తదుపరి మాత్రమే అనుమతులు ఇస్తామన్నారు. ఆయా పత్రికలు, ఛానళ్ళు, రేడియో, ఎఫ్ ఎమ్ చానల్స్, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వాటినీ నిశితంగా పరిశీలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని విధి విధానాలను అనుసరించిన తర్వాత పత్రికలు , ఛానెల్ యొక్క ప్రామాణిక రేట్ కార్డ్‌ల ప్రకారం ఖర్చులను అభ్యర్థుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో అభ్యర్థులు సోషల్ మీడియా వివరాలు, సోషల్ మీడియా ప్రమోటింగ్ చేసే ఏజెన్సీ వివరాలూ తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు జరిగే రోజున, అంతకు ముందు రోజున ఎటువంటి ప్రకటనలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో రావడానికి వీలు లేదని, ఆమేరకు రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, మీడియా వారికీ, ప్రింటర్స్ కి అవగాహన కల్పించడం, సందేహాలు నివృత్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయకుండా ఉండటానికి ప్రింట్ మీడియా ద్వారా ఎలాంటి అభ్యంతరకరమైన లేదా తప్పుదోవ పట్టించే రాజకీయ ప్రకటనలను నివారించడానికి ఎమ్ సి ఎమ్ సి విభాగం కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి ఇచ్చే ప్రకటనలకు చెందిన వ్యవధి, విషయం/ప్రకటనతో పాటు ప్రచురణకర్త పేరు మరియు చిరునామా తప్పకుండా ఉండాలని మాధవీలత పేర్కొన్నారు. చెల్లింపు వార్తలు కి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న కథనాలపై రేట్ కార్డు మేరకు ఖర్చును అంచనా వేసి, అభ్యర్థుల ఖర్చుల కింద నమోదు చేయడం జరుగుతుంది అని తెలియచేశారు.ఈ కమిటి సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, రాజమండ్రీ పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్. కృష్ణ నాయక్, సమన్వయ కర్త జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సిహెచ్. శ్రీనివాస్, సభ్యులు ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఇంఛార్జి కెవిఎస్ఎమ్ మూర్తి, ఆర్ట్స్ కళాశాల సహాయ ప్రొఫెసర్ బీ. సునీల్ కుమార్, సహాయ కార్మిక కమీషనర్ బీ ఎస్ ఎమ్ వలీ , ఏవో బి వి ఎస్ రామారావు, పిఆర్వో ఎమ్..లక్షణా చార్యులు, పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల కన్వీనర్ల సమావేశం

అమలాపురం, మేజర్‌న్యూస్ : అమలాపురం రూరల్ మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల కన్వీనర్ల సమావేశం గురువారం జరిగినది. ఈ సమావేశం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగినది. ఏడు నియోజకవర్గాల్లో బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం పరచటానికి ప్రణాళిక రూపొందించటం జరిగిదని, ఈనెల 25 నుంచి వచ్చే నెల ఒకటి తారీకు వరకు బ్లాక్ లో అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో కామన నిర్ణించారు. ఈ సమావేశాలకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గం వంటెద్దు బాబి, ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం సురేష్‌బాబు, రాజోలు నియోజకవర్గం కన్వీనర్ కుడుపూడి శ్రీను, అమలాపురం నియోజకవర్గం కన్వీనర్ వాకపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో స్పా సెంటర్‌పై టూ టౌన్ పోలీసులు దాడి

- కాకినాడలో బాడీ మసాజ్ ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ఈశా స్పా సెంటర్

- యజమానులు మరియు ఇద్దరు విటులు ఒక మహిళ మొత్తం ఐదుగురు అరెస్ట్

కాకినాడ, మేజర్‌న్యూస్ : బుధవారం రాత్రి కాకినాడ భానుగుడి జంక్షన్ ప్రాంతంలో కోటగిరి సిటీ సెంటర్ కాంప్లెక్స్ లో ఉన్న ఈశా స్పా సెంటర్‌లో వ్యభిచారం జరుగుతుందనే సమాచారంపై కాకినాడ 2 టౌన్ పోలీస్‌లు దాడిచేసి కోల్‌కత్తాకు చెందిన ఒక మహిళ,ఇద్దరువిటులుమరియు ఇద్దరు స్పా సెంటర్ నిర్వాహకులను అరెస్ట్ చేసి, వారిపై IPC 370(2) 370A(2) (నాన్ బెయిలబుల్ సెక్షన్‌లు) మరియు ITPచట్టం సెక్షన్ 3,4,5ల క్రింద కేసు నమోదు చేసి గురువారం కోర్ట్‌కు తరలించగాఈశాస్పాసెంటర్ నిర్వాహకుల కు కోర్ట్ వారు 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. స్పా, బ్యూటీ పార్లర్ మరియు సెలూన్ లపై ప్రత్యేక నిఘా ఉంటుందని, క్రాస్ మసాజ్ మరియూ వ్యభిచారం చేసేవారికి చట్టప్రకారం జైలుతప్పదని టూటౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

కానూరు పీహెచ్‌సి పరిధిలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంపై అవగాహన

పెరవలి,మేజర్‌న్యూస్ : పెరవలి మండలం కానూరు పి.హెచ్.సి పరిధిలో మార్చి 21వ తేదీ గురువారం మునిపల్లె, కానూరు 2 విలేజ్ సెక్రటేరియేట్స్ ఏరియాలలో మస్కిటో లార్వా డెన్సిటీ,వెక్టార్ కంట్రోల్ హైజీన్,ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పై ప్రజలకు ఉన్న అవగాహన మొదలగువాటిని క్షేత్ర స్థాయిలో తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ "కదలిక లేని నీటిపై మాత్రమే దోమ గుడ్లు పెడుతుందని,పారుతున్న నీటిపై దోమగుడ్లు పెట్టలేదని,గుడ్లు 8వ రోజు నుండి 10వ రోజులోగా దోమలుగా మారతాయని ప్రతి ఒక్కరూ గ్రహించి నీటి నిల్వలు ఉంచుకునే డ్రమ్స్,పాత్రలపైన విధిగా మూతలుఉంచాలని ,సూర్యోదయానికి ముందుగానీ,సూర్యాస్త మయానికి తర్వాత గానీ ఇంటి ద్వారాల తలుపులు, కిటికీ తలుపులు తెరచి ఉంచరాదని,ఈ సమయంలో బయటి దోమలు ఇండ్ల లోపలికి ప్రవేశిస్తాయని,డ్రైన్లలో చెత్త వేయవద్దని" కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె .వి.నాగేశ్వరరావు,విలేజ్ హెల్త్ సెక్రెటరీలుఎస్.రేవతి, ఎస్.వెంకాయమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ జి.అంబేద్కర్, డి.నాగేశ్వర రావు,ఎం.శ్రీనివాస్ ఆశాకార్యకర్తలు ఎం.దుర్గాభవాని, సి.హెచ్.సుమలత, **ఎం.లక్ష్మి, ఎం.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులపై ఉన్న రాజకీయ ప్రకటనల తొలగింపు

- కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికా శుక్లా వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులపై ఉన్న రాజకీయ ప్రకటనలకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, ఫోటోలు, తదితరాలు 24 గంటల్లో తొలగించడం జరిగిందని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పబ్లిక్ ఆస్తుల వద్ద రాజకీయ ప్రకటనలకు సంబందించిన ఫొటోలతో కూడిన పోస్టర్లు, బ్యానెర్లు, హెూర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 30 వేల 947 తొలగించడం జరిగిందని గురువారం కలెక్టర్ డా. కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ ప్రదేశాలలో ఉన్న వాల్ రైటింగ్లు, పోస్టర్లు, బ్యానెర్లు,హెూర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 10,119 తొలగించడం జరిగిందన్నారు.జిల్లాలో సి-విజిల్ యాప్ ద్వారా 68 ఫిర్యాదులు అందాయని అందులో 41 ఫిర్యాదులు డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని వచ్చాయని వాటిని డ్రాప్ చేయడం జరిగిందని మరో 13 ఫిర్యాదులు సక్రమంగా లేవని, మిగిలిన 14 ఫిర్యాదులు ఆర్వోలు పరిష్కరించడం జరిగిందని, అందులో 13 ఫిర్యాదులు వంద నిమిషాల లోపల పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి వివిధ రకాల అనుమతులు కొరకు 56 దరఖాస్తులు రాగా అందులో 30 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని 11 దరఖాస్తులు తిరస్కరించగా, నాలుగు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, మరో 11 పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకునేందుకు వచ్చిన అనుమతులలో డోర్ టు డోర్ కాన్వాసింగ్ చేసుకునేందుకు 20 దరఖాస్తులు, వెహికల్ పర్మిషనుకు 13 దరఖాస్తులు, లౌడ్ స్పీకర్ తో వెహికల్ పర్మిషనుకు ఆరు, తాత్కాలిక పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు 4 దరఖాస్తులు, పాంప్లెట్లు పంపిణీ చేసేందుకు 2 దరఖాస్తులు, బ్యానర్లు ప్రదర్శించేందుకు 2 దరఖాస్తులు, వెహికల్ ఫర్ కాండిడేట్ అండ్ ఎలక్షన్ ఏజెంట్ లకు 2 దరఖాస్తులు, ఇతర కారణాలకు 7 దరఖాస్తులు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 23.36 లక్షల విలువైన ఐటమ్స్ ను సీజ్ చేయడం జరిగిందని అందులో 24 వేల క్యాష్, 20.39 లక్షల విలువైన లిక్కర్, ఇతర ఐటమ్స్ 2.72 లక్షల విలువైన వస్తువులను సీజ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో పోలీస్ శాఖ ద్వారా 3.51 లక్షలు, స్టేట్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్/కమర్షియల్ టాక్స్ ద్వారా 74 వేలు, ఇతర సంస్థల ద్వారా 19.11 లక్షలు విలువైన వస్తువులు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 324 ఆయుధాలకు పర్మిషన్లు ఉండగా అందులో 263 ఆయుధాలు డిపాజిట్ చేశారని, 61 ఎస్సెన్షియల్ సర్వీసులకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 23ఎఫ్ఎస్‌టి టీములు పనిచేస్తున్నాయని, మూడు అంతర రాష్ట్ర చెక్ పోస్టులు, 5 అంతర జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడిచిన 24 గంటలలో జిల్లాలో ఎక్సైజ్,ఎస్.ఈ.బిశాఖల ద్వారా 21 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 203.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని, 16 కేసులు బుక్ చేసి 11 మందిని అరెస్టు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు.

చారిత్రక బౌద్ధ మహాస్తూపం వద్ద మైనింగ్ నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు

- హర్షం వ్యక్తం చేసిన బౌద్ధ స్తూపం పరిరక్షణ వేదిక

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పరిరక్షణ సమితి స్వాగతించింది.కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, కొడవలి గ్రామంలో గల బుద్ధుని ధాతు గర్భ స్తూపం కొడవలి చారిత్రక బౌద్ధ మహాస్తూపంగా ప్రసిద్ధికెక్కింది, భారతీయ వారసత్వ సంపదగా, బౌద్ధ చారిత్రక కట్టడంగా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రక్షణలో ఉన్నది. సర్వే నెం.133/1 లో సుమారు 372 ఎకరాలలో విస్తరించి ఉన్న ఆ బౌద్ధ వారసత్వ సంపదగా నిలిచిన కొడవలి బుద్ధుని ధాతు గర్భ స్తూపం గల కొండను మైనింగ్ పేరిట ధ్వంసం చేయబోతున్న విషయం తెలుసుకున్న వెంటనే అవిభక్త తూర్పు గోదావరి జిల్లా లో గల బౌద్ధులు, బౌద్ధ సంఘాలు సమావేశమై బుద్ధుని ధాతు గర్భ మహా స్తూపం పరిరక్షణే ధ్యేయంగా "కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి" ఏర్పడింది. 2021 డిసెంబర్ 18న న కొడవలి బౌద్ధ మహా స్తూపం వద్ద భారతీయ వారసత్వ సాంస్కృతిక ఉత్సవం ఘనంగా నిర్వహించి, మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు నిలిపివేయాలని మైనింగ్ డిపార్టుమెంటు సంబంధిత అధికారులను, జిల్లా కలెక్టర్, రెవెన్యూ డిపార్టుమెంటు, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులను కలసి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. మైనింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన మైనింగ్ తవ్వకాల అనుమతులు తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. మళ్ళీ మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం, మైనింగ్ లీజుదార్లు తవ్వకాలు జరపడం ప్రారంభించడంతో మైనింగ్ తవ్వకాలు నిలిపివేయాలని ధర్నాలు నిర్వహించి, మళ్ళీ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా మైనింగ్ తవ్వకాలు నిలుపుదల చేయకపోవడంతో కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి, కాకినాడ జిల్లా తరపున గౌరవ అధ్యక్షులు అయితాబత్తుల రామేశ్వరరావు, అధ్యక్షులు పెయ్యల పావన్ ప్రసాద్, కోశాధికారి పంతగడ రాంప్రసాద్ సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి పిల్ వేయడం జరిగింది. పిల్ నెంబర్. 140/2023 గా నమోదయ్యింది. గురువారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఛీఫ్ జస్టిస్ బెంచ్ తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కొడవలి బౌద్ధ మహా స్తూపం విస్తరించిన కొండపై సమగ్ర సర్వే జరపవలసిందిగానూ,బుద్ధుని ధాతుగర్భ స్తూపం విస్తరించిన కొడవలి కొండపై చేపట్టిన మైనింగ్ తవ్వకాలను నిలుపుదల చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. కొడవలి బౌద్ధ మహా స్తూపం పరిరక్షణ సమితి తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ వాదనలు వినిపించారు. బౌద్ధ వారసత్వ సంపదను కాపాడేందుకు తగిన ఆదేశాలిచ్చిన ఛీఫ్ జస్టిస్ బెంచ్ న్యాయమూర్తులకు కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కొడవలి బౌద్ధ మహా స్తూప కోశాధికారి పంతగడ రాంప్రసాద్, హైకోర్టు ఛీఫ్ జస్టిస్ బెంచి యిచ్చిన మధ్యంతర ఉత్తర్వుల గురించి వివరించారు. ఈ సమావేశంలో బౌద్ధులు నల్లా నాగమునీంద్రావు, పి.యస్.ఆర్. ప్రసాద్, పి.వి. సత్యనారాయణ, పంతగడ ఆనంద మోహన్, వై.సూర్యనారాయణ, కొంకి రవితేజ, జంగా వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ముద్రణ సమాచారాన్ని ఖచ్చితంగా ఇవ్వాలి

- ప్లెక్స్, ఆఫ్‌సెట్ ప్రింటర్లతో ఆర్వో సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారం కోసం వివిధ రాజకీయ పార్టీలు ముద్రించే ప్లెక్స్‌లు, కరపత్రాలు, స్టిక్కర్లు, ఇతర ప్రచార సామాగ్రికి సంబంధించి ఖచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు కోరారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ప్లెక్స్, ఆఫ్‌సెట్ ప్రింటర్లు, ఇతర ప్రింటింగ్‌ప్రెస్‌ల యజమానులతో ఆర్వో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసేవరకు ఏ ఒక్కరూ ప్రింటింగ్‌కు ఆర్డర్ ఇచ్చిన అందుకు సంబంధించి అనుసరించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ప్రింటింగ్ కోసం వచ్చిన సంస్థ/వ్యక్తి ఎవరు? ఏ తేదీన ఆర్డర్ ఇచ్చారు? ఎంత ఆర్డర్ ఇచ్చారు? వంటి సమాచారానికి సంబంధించి ప్రొఫార్మాను నింపి సంతకాలు తీసుకుని సమగ్రమైన వివరాలతో కలెక్టరేట్, ఆర్వో కార్యాలయానికి ఖచ్చితంగా ఎప్పటికప్పుడు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఆయా ప్రింటింగ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎం.వెంకట్, మహేష్, శ్రీను, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

దాత ఆశయాలు కొనసాగిస్తాం

కాకినాడ, మేజర్‌న్యూస్ : పేదప్రజల సముద్ధరణకు ఎందరో దాతలు తమ ఆస్తులు ధారపోసి ఆశ్రమాలు, సత్రాలు ఏర్పాటు చేశారని, వారిలో పేరెన్నికగన్న దాత బంగారు చిన శోభనాద్రీశ్వరరావు ఒకరని పలువురు ప్రస్తుతించారు. దాత ఆశయాలను నిరంతరం కొనసాగిస్తామని దేవాదాయశాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానిక పెద్దమార్కెట్‌లోని బంగారు చిన శోభనాద్రీశ్వరరావు జయంతి సందర్భంగా సత్రంవందవవ్యవస్థాపకదినోత్సవవేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత దేవాదాయశాఖ కార్యాలయ పర్యవేక్షణ అధికారి సోమరాజు, సత్రం పర్యవేక్షణ అధికారి అడబాల శ్రీనివాస్, పలువురు దేవాదాయశాఖ అధికారులు దాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండితులు వేదస్వస్తితో దాతకుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు సహకారంతో భారీ ఎత్తున అన్నసంతర్పణ గావించారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్నందున పేదలకు వస్త్రదానం కార్యక్రమాన్ని వాయిదా వేశారు. కార్యక్రమంలో పలువురు దేవాదాయశాఖ అధికారులు, సత్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రీ రూరల్ నియోజకవర్గ అనుబంధ విభాగాల పరిశీలన - ఆర్వో తేజ్ భరత్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : రాజమండ్రి రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయములో ప్రతిపాదించిన ఎన్నికల పర్యవేక్షణ కేంద్రాలు మరియు పోస్టల్ వోటింగ్ కేంద్రంను పరిశీలించడం జరిగిందని రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టరు ఏన్.తేజ్ భరత్ తెలియ చేశారు. గురువారం ఉదయం తహశీల్దార్ వారి కార్యాలయము , వై టి సి ప్రాంగణం నందు జాయింట్ కలెక్టర్ సాధారణ ఎన్నికలు-2024 కి సంబంధించి అనుబంధ విభాగాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఆర్వో, జేసి తేజ్ భరత్ పరిశీలిస్తూ , రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఎన్నికల సిబ్బంది విధులను నిర్వర్తించడం కోసం అందుబాటులోకి సెక్షన్లు గుర్తించడం జరిగిందన్నారు. అందరూ కూడా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు బాధ్యతలను ఖచ్చితంగా నిర్వహించడం, జవాబు దారీతనంతో కూడి విధులను నిర్వర్తించడం ప్రారంభించాలని స్పష్టంగా చేశారు. ఎన్నికల నిమిత్తం సమావేశాలు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ రూమ్ ను , సి విజిల్, ఎమ్ సి సి, సువిధ, తదితర కేంద్రాలను పరిశీలించడమైనదన్నారు. ఈ సమావేశంలో రూరల్ తహసీల్దార్ సహాయ రిటర్నింగ్ అధికారు లు వై వికే అప్పారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ ఐడీ కార్డులు పంపిణీ

-రేఖపల్లి సెక్రెటరీ శివ ప్రసాద్

వి.ఆర్.పురం, మేజర్‌న్యూస్ : వరరామచంద్రాపురం మండలానికి సంబంధించి ఓటర్ ఐ.డీ, కార్డుల పంపిణీ చేస్తున్నామని రేఖపల్లి సెక్రెటరీ శివప్రసాద్ తెలిపారు. గురువారం రేఖపల్లి పంచాయతీలో ఓటర్ ఐ.డీ, (ఈ.పి.ఐ.సి. కార్డ్స్) పంపిణీ కార్యక్రమం, జరిగింది. కార్డులు ప్రతీ ఒక్కరూ కలిగిఉండాలనిసూచించారు. వర రామ చంద్రాపురం మండలానికి 1158 ఈ.పి.ఐ.సి.కార్డ్స్ వచ్చాయని ఆయన తెలిపారు.

భూమిని చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచుకొను హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన (2వ పిలుపు)

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెదపూడి గ్రామములో వేంచేసియున్న **శ్రీ సోమేశ్వర స్వామివారి** దేవస్థానము యొక్క ఈ దిగువ తెలిపిన భూములను

నాగబాబును కలిసిన జనసైనికులు

అమలాపురం,మేజర్‌న్యూస్ : మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబును మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు గురువారం కలిశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు సలాదిరమణ, కంచిపల్లి అబ్బులు, ఇసుక పట్ల రఘుబాబు, లింగోలు పండు, ఆర్డీఎస్ ప్రసాద్, పడాల నానాజీ, తిక్కప్రసాద్,ఆకుల సూర్యనారాయణమూర్తి, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్, పోలిశెట్టి కన్నా, కడియంసందీప్, సత్తిచిన్న, గంగబత్తుల కిషోర్, జంగా లావరాజు, డి ఎస్ ఎన్ కుమార్, పాలూరి స్వామి, సాధనాల మురళి,నల్లా మూర్తి, నల్ల సత్తిబాబు, నల్లా దుర్గ, గంధం శ్రీను, రంకిరెడ్డి కృష్ణ, నల్లా సత్తిబాబు,పెదమల్లి మణికంఠ, నిమ్మకాయల సాయి, యర్రంశెట్టి సుభాష్, యర్రంశెట్టి సతీష్, చాగంటి శ్రీను, నల్లా బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో 100మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాజవొమ్మంగి సెయింట్ పాల్ లూథరన్ చర్చ్ ఫారెస్ పాస్టర్ వినయ్ వర్మ ఆధ్వర్యంలో గురువారం100 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాజమండ్రి గౌతమీ నేత్రాలయం వైద్యులు పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు సరిగాలేని పదిమందిని గుర్తించి కంటి ఆపరేషన్కు తీసుకు వెళ్తున్నట్లు పాస్టర్ వినయ్ వర్మ తెలిపారు. అలానే అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తున్నట్లు వర్మ తెలిపారు. రాజవొమ్మంగి, కింద్ర, దూసర పాము, అప్పలరాజు పేట, బొరుగుపల్లి, సూరంపాలెం గ్రామాలకు చెందిన వారికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ని గెలిపిస్తాం...

-జనసేన నాయకులు సురవరపు కృష్ణార్జునరావు, మార్నీడి రంగబాబు

పిఠాపురం,మేజర్‌న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ఇటీవల జనసేనలో చేరిన నాయకులు తెలిపారు. బుధవారం పిఠాపురం సురవరపు కృష్ణార్జున రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణార్జును రావు మాట్లాడుతూ మెగా ఫ్యామిలీకిచాలాసన్నిహితపరిచయం ఉందన్నా రు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో, జనసేన పార్టీతో, మెగా ఫ్యామిలీతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఇటీవల పిఠాపురం నియోజవర్గం నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారని ప్రకటించిన రోజు నుండి పిఠాపురం నియోజవర్గం అభివృద్ధి ఆదర్శంగా నిలుస్తుందని మేమంతా జనసేన పార్టీలో చేరమన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక నిధులు తేవడమే కాకుండా పవన్ కళ్యాణ్ నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కి ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వృద్ధులు మహిళలు అందరూ ప్రతిఇంటాఉన్నారనిఆయనలక్షఓట్ల మెజార్టీతో పిఠాపురంనియోజవర్గం నుండి గెలుపొందుతాం´న్నారు. పవన్ కళ్యాణ్ గెలవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తెచ్చి అన్ని ఎక్స్రైస్ రైలు, పిఠాపురం నియోజవర్గం రైల్వే స్టేషన్ లో ఆగేవిధంగా చర్యలు చేపడతారని అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ లో అన్ని ఎక్స్రైస్ బస్సులు నిలుపుదల చేసే విధంగా, టూరిజం సిటీగా చేస్తానని, పత్తి కేంద్రం పిఠాపురం నియోజకవర్గం లో ఏర్పాటు చేస్తారని ఉప్పాడ తాటిపర్తి గ్రామాల్లో తయారవుతున్న పట్టు చీరలు విక్రయానికి అభివృద్ధి చేస్తామని, ఉప్పాడ సముద్ర తీరా మత్స్యకారుల సమస్యలు తీర్చే విధంగా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు అన్నారు. మరొక జనసేన నాయకులు మార్నిడి రంగబాబు మాట్లాడుతూ వైసీపీ జిల్లా కార్యదర్శిగా రాజీనామా చేసి జనసేన పార్టీలో జాయిన్ అయ్యానన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రాజశేఖర్ రెడ్డి పనితీరుకు మెచ్చి ఆయన తనయుడు పనితీరు కూడా బాగుంటుందని వైసిపిలో చేరానని కానీ అభివృద్ధి శూన్యంగా జరిగిందని విమర్శించారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల కమ్యూనిటీ హాల్స్‌కి గత ఎమ్మెల్యే ఎస్ విఎస్ఎన్ వర్మ నిధులు తేవగా నేడుకాపు కళ్యాణ మండపం పేరు తొలగించి ఓసి కమ్యూనిటీ హాల్‌గా మార్చారని దుయ్యబట్టారు. పిఠాపురం నియోజకవర్గం మోడరన్ నియోజవర్గంగా అభివృద్ధి చేస్తానని పవన్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేకమందిని అభివృద్ధి చేస్తామని, పులివెందుల, కుప్పం మాదిరిగా పిఠాపురం నియోజకవర్గం తయారు చేస్తానని పవన్ తెలిపినట్లు తెలిపారు. అందరితోని కలిసి పనిచేసి జనసేన, టిడిపి, బిజెపి పార్టీ వారితో సంయుక్తంగా ప్రచారం చేసి లక్ష ఓట్ల మెజార్టీతో పవన్ కళ్యాణ్ గెలిపిస్తామని హామీ ఇచ్చారు. 23వ తారీకు స్థానిక నూతనంగా నిర్మించిన సూర్యనారాయణమూర్తి గుడి నుండి పెద్దాపురం మండలం చిన్న తిరుపతి వరకు పాదయాత్రగా వెళ్లి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని పూజలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పిండి శ్రీను, మాగాపు గొల్ల బాబు, పిడుగు శ్రీను, వనుమువీరబాబు,బాలిపల్లిబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మందేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ హుండీ లెక్కింపు

కాకినాడ :కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలోని శ్రీ మందేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి ఫణీంద్ర కుమార్ నేతృత్వంలో పర్యవేక్షకుడిగా సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు హుండీలు లెక్కించారు. మొత్తం 1,28,648 రూపాయల ఆదాయం వచ్చినట్టు ఈవో ఫేనీంద్రకుమార్ తెలిపారు. ప్రధాన అర్చకులు దత్తు పాల్గొన్నారు. అలాగే దేవాలయం వీధిలోని పెద్ద శివాలయంగా పిలవబడే శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయ ఈవో ఆర్ రాజేశ్వరరావు, సిబ్బంది వరలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులు, పోలీసుల సమక్షంలో హుండీ లెక్కించారు. హుండీల ద్వారా రూ.1,26,109 ఆదాయం సమకూరినట్లు ఈవో రాజేశ్వరరావు తెలిపారు.

ఎన్నికల కోడ్ అమలులో నిర్లక్ష్యం..

-పార్టీ రంగులతో బోర్డులు దర్శనం...

కొత్తపేట, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి దాదాపు వారం రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలం లో అధికారులు అలసత్వం వీడడం లేదు.గ్రామపరిధి సరిహద్దు ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన మండల పరిషత్ అధ్యక్షులు,స్థానిక శాసన సభ్యుల ఫోటోలతో పార్టీ రంగులు కలిగిన బోర్డులు ఎక్కడికక్కడే దర్శనమిస్తున్నాయి.అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఎన్నికల నియమాలు వర్తించవా అంటూ పలువురు స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. ఆదిలోనే నిర్లక్ష్యం ఉంటే ముందుముందు ఎన్నికల సమయంలో అధికారుల పనితీరు ఏ విధంగా ఉండబోతుందో అని అద్దం పట్టినట్లుగా కనిపిస్తుంది.స్థానిక ఎంపిడివో ఇవేవీ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. పలుగ్రామాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్లెక్సీలు ఇప్పటికీ దర్శనమిస్తున్నప్పటకి అధికారుల చర్యలు మాత్రం శూన్యం గానే ఉన్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల కోడ్ అమలయ్యే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో సేవ కోసం ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నాం

-రాత్రి పగలు అనే తేడాలేకుండా పనిచేస్తున్నాం

-రేఖపల్లి వైద్యులు

వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్: ఏజెన్సీలో వైద్య సేవలు అందించడంలో టైంతో సంబంధంలేదని24 గంటలు డ్యూటీలో సేవలందిస్తామని ,రేఖపల్లి పి.హెచ్.సి .వైద్యాధికారి స్పష్టంచేశారు .గురువారం మీడియాతో ప్రభుత్వ వైద్యులు మాట్లాడు తూ ఎవ్వరైనా పి.హెచ్.సి.కి వస్తే ఆదరించి వైద్య సేవలు అందించేందుకు 24 గంటలు సిబ్బంది సిద్ధంగానే ఉంటారని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యసేవలు అందించడం అదృష్టంగా భావించి పనిచేస్తామని ఇది 100%నిజమనిఆయనఅన్నారు.తప్పడు ప్రచారాలు నమ్మకండిప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాఉద్యోగులందరూ వారి వారి పనుల్లో సేవలందిస్తున్నారు.మాపై ప్రజల్లో విశ్వాసం ఉంది. 24 గంటలు పి.హెచ్.సి.ల్లోనిరంతరంవైద్యులుఅందుబాటులో ఉంటున్నారని ఆయన వివరించారు. ఎక్కడైనా చిన్న,చిన్న పొరపాట్లు ఉన్నా సరిదిద్దుకొంటామని,పబ్లిక్(ప్రజలకు)సర్వీస్‌చేయడంలో కాంప్రమైజ్ కామని ఆయన చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రతీ ఉద్యోగి వారి,వారి,పనుల్లో బిజీగాఉంటారని,ఆయన తెలిపారు.సిబ్బంది స్వేచ్ఛగా విధులు నిర్వహిస్తున్నారని, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటేమేమేపరిష్కరించుకుంటామనిఆయనఅన్నారు. విధినిర్వాహణ లో మాత్రం కఠినంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మండల ప్రజల, సహకారంతో నిర్ధిష్టమైన సేవలు నిరంతరం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అగ్నిబాధితులకు సాయం అందజేత

అమలాపురం,మేజర్‌న్యూస్: రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చుట్టుగుళ్ళ పుణ్యవతి, శ్రీను, తవిటిక దుర్గాదేవి, కృష్ణ రెండు కుటుంబాలు అగ్ని ప్రమాదంలో తమ ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలుతో మిగిలారు. అగ్నిబాధితులను ఆంధ్ర సేవారత్న, నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్ పరామర్శించి తక్షణ రూ.5,000 నగదు సాయం, నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న, శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహారావు, దొరబాబు, ప్రిన్సిపాల్ కె.మనోహర్, కె.శ్రావణ్ దిలీప్, డా.కరాటం హేమవిజిత, నల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు. తాండవపల్లి సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబుబియ్యం,కాయగూరలు అందించారు.

బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్

-మా అన్నయ్య, మార్చి 25న ప్రారంభం..

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్య', ఈ సీరియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య' మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రారంభం కానున్నది. మా అన్నయ్య సీరియల్ కథ గంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారు.చిన్న వయసు నుంచే తన చెల్లెళ్ల బాగోగులు చూసుకునే బాధ్యతను తీసుకున్న ఒక అన్నయ్య కథే మా అన్నయ్య, ఒక మధ్యతరగతి కుటుంబంలో తోబుట్టువుల మధ్య బంధాన్ని మా అన్నయ్య సీరియల్ కళ్లకు కట్టినట్లు చూపించనుంది. ఈ సీరియల్ కు సంబంధించిన ప్రోమోలు ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అంచనాలను మరింతగా పెంచేశాయి. కుటుంబ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న ఈ సీరియల్ ప్రేక్షకుల అంచనాలను మించి వినోదం పంచేందుకు సిద్ధమవుతోంది. ఈ షో గ్రాండ్ లాంచ్ మరియు దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మర్కొ విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతేకాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్న మా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనే నమ్ముతుమన్నారు. ప్రధాన పాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జి తెలుగులో నేను నటిస్తున్న రెండో సీరియల్ ఇది.ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్లో నటించడం చాలా ఆనందంగా ఉంది. భావోద్వేగాలతో కూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు. ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ. వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉంది. ఆకట్టుకునే సీరియల్స్, కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోంది. భావోద్వేగభరితమైన కథతో రూపొందుతున్న 'మా అన్నయ్య' సీరియల్ ద్వారా ప్రేక్షకులను అలరించేందుకు ఉత్సాహంగా ఉన్నాం. వెండితెర మాదిరిగానే బుల్లితెరపైనా ప్రేక్షకులు మమ్మల్ని ఆదరించి, ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం' అన్నారు.

చోరీకి గురైన 30 లక్షల విలువచేసే

20 మోటార్ సైకిళ్ళు రికవరీ..ఎస్పీ పి.జగదీష్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పీ.ఎస్., ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డి.ఎస్.పి కె.విజయ్ పాల్ పర్యవేక్షణలో రాజమహేంద్రవర%శీ% 3వ పట్టణ లా అండ్ ఆర్డర్) స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ పలు మోటార్ సైకిళ్ల చోరీ కేసులలో నేరస్తులను పట్టుకొనుటకు ప్రత్యేక టీం ను ఎర్పాటు చేసి, నేరములు జరిగిన అతి తక్కువ రోజుల్లోనే, ఈ టీం తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 20 కేసులలో మోటార్ సైకిళ్లను రికవరీ చేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ క్రింది కేసులలో మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో -4, ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్ పరిధి లో -3 మరియు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో- 13, మొత్తం 20 మోటార్ సైకిళ్లు. దొంగతనానికి పాల్పడిన నేరస్తులను ది.వి. 21.03.2024 తేది ఉదయం 08.00 గంటల సమయంలో మధ్యవర్తుల సమక్షంలో రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ వద్ద మోటార్ సైకిళ్లను, చోరి చేసిన నిందుతులను, చాకచక్యం గా పట్టుకొని వారివద్ద నుండి చోరికి గురి కాబడిన 20 మోటార్ సైకిళ్లను రికవరి చేసి ముద్దాయిలను గా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సదరు చట్టం తో సంఘర్షణ పడిన బాలురులను పాత కేసులలో, గతంలో అదుపులోకి తీసుకొని కోర్టు వారి వద్ద ప్రవేశ పెట్టబడిన సదరు మోటార్ సైకిల్ దొంగతం నేరాలు చేసిన బాలురను కోర్ట్ నందు హాజరు పరుస్తామని తెలియజేసినారు. సదరు మోటార్ సైకిళ్ళ దొంగతనం కేసులలో నేరస్తులను చాకచక్యంగా పట్టుకొన్న ప్రత్యేక టీం యు వి ఎస్ నాగబాబు ఎస్సై, పి .వెంకటేశ్వర్లు హెచ్ సి 378 , బి. విజయ్ కుమార్ పి.సి 3469, టీ.వీ.సత్యనారాయణ పి.సి 1296ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అనిల్ కుమార్ , డి.ఎస్.పి (సెంట్రల్ జోన్) కె. విజయ పాల్ , ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) ఎస్. వీరయ్య గౌడ్ , సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అధ్యక్షతన సమీక్షా సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : నెలవారి సమీక్షా సమావేశంలో భాగంగా గురువారం జిల్లాలో పి.హెచ్.సి సూపర్ వైజరి సిబ్బంది తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె.నరసింహా నాయక్ అధ్యక్షతన అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి రివ్యూ చెయ్యడం జరిగింది. ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు లు ఏవిధంగా జరుగుచున్నాయో తెలుసుకొని మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు. ఎప్పటికప్పుడు అన్ని యాప్ లలో వివరాలు నమోదు చేయుటను పరిశీలించి నూటికి నూరు శాతం అయ్యే విధంగా చూడాలని సిబ్బంది సహకారాన్ని కోరుతూ వారికీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

జిల్లాలో ఫీల్డ్ లెవెల్లో ఆశ కార్యకర్తల యొక్క చేయు విధులను గురించి మరియు ఈ ఆశా యాప్‌లో అప్లోడ్ చేయవలసిన, ఈ.సి విజిట్స్,హెచ్.బి.ఎన్.సి. విజిల్ట్స్.ఐ.ఎఫ్ ఏ విటమిన్ అడ్మినిస్ట్రేషన్ వి.హెచ్.ఎస్.ఎన్.డి, వి.హెచ్.ఎస్.ఎన్.సి విధులు నమోదు గురుంచి సమీక్షా సమావేశంలో చర్చించి మరిన్ని సూచనలు చేసి జిల్లాలో మాతృ మరణాలపై, శిశువు మరణాలు జరగకుండా నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియచేశారు. మాతృ మరణాలు అరికట్టుటలో కమ్యూనిటీ స్థాయి మరియు ఫెసిలిటీ లెవెల్ లో తీసుకోవలసిన మెజర్స్ గురుంచి సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రమాదకరమైన పరిస్థితులలో వున్న గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, గర్భ సమయంలో అన్ని పరీక్షలు, ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి సకాలంలో సంబంధిత ఆసుపత్రికి మెరుగైన ప్రసవ సేవల గురుంచి తీసుకోవలసిన జాగ్రత్తల గురుంచి మరియు ఆసుపత్రి ప్రసవాలు పెంచేలా చర్చించడం జరిగినది. సెక్స్ రేషియో తక్కువ వున్న మండలాలలో సేవ్ గర్ల్ చైల్డ్ అనే నినాదం మీద అవగాహనా మీటింగ్‌లు పెట్టి ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగ్స్ డెమోనెస్ట్రేషన్ మెయిల్ కి pcpndidaakkd@gmail.com పంపించమని తెలియ జేసారు. మరియు ప్రస్తుతము ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న కారణంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు మార్గదర్శకాలు అనుసరించాలని తెలియజేసారు. తరువాత జాతీయస్థాయిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తురంగి పి.హెచ్.సిలో గంగానాపల్లి-1, సబ్ సెంటర్ మరియు వెట్లపాలెం పి.హెచ్.సి కి సంబంధించి మాధవపట్నం-1 రెండింటికి గుర్తింపు రావడంతో క్వాలిటీ మేనేజర్ టి. ఆశ రేఖ మరియు సిబ్బందిని అభినందించారు.ఈ సమీక్షా సమావేశంలో డా. రత్న కుమార్, డి.ఐ.ఒ, డా.ఆర్.రమేష్, డి.ఎల్.టి.ఒ, ఇన్‌ఛార్జ్ జెడ్.ఎం.ఒ. డా.ఎస్.అరుణ, ఆర్.సి.హెచ్.& ఎం.సి.హెచ్ నోడల్ ఆఫీసర్, డా. సురేఖ, డి.పి.ఎం.ఒ, బి.వి.విజయలక్ష్మి,గణాంఖాధికారి,కాకినాడ జిల్లా పీహెచ్సీ, సూపర్వైజరి సిబ్బంది, మరియు హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ నోటి శుభ్రతపై శ్రద్ధ చూపించాలి

- డా.ముత్తా ప్రశాంత్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రతీరోజు రోజుకు రెండు పూటలా ప్రతీ ఒక్కరూ బ్రష్ చేసుకుని నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా నోటికి సంబంధించిన ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందవని దంత వైద్యులు డా.ముత్తా ప్రశాంత్ తెలిపారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.జి.సూర్యకుమారి పాల్గొని మాట్లాడుతూ నోటి శుభ్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డా.ముత్తా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతీ ఆరు నెలలకు దంత పరీక్షలు చేయించుకోవాలని, అలాగే దంతాల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.సతీష్ చంద్రారెడ్డి, హెడ్ సిస్టర్ రమాదేవి, డెంటల్ హైజనిస్ట్ చలపతి, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు, ఫిజియో థెరపిస్ట్ డా.నీలిమా, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వందశాతం అమలు చేయాలి

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వంద శాతం అమలు చేయాలని, పెద్దాపురం నియోజకవర్గ ఆర్వో జె.సీతారామారావు, డిఎస్‌పి కె.లతాకుమారి తెలిపారు. గురువారం సాయంత్రం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి మరియు రాజకీయ పార్టీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, డిఎస్‌పిలు తెలుపుతూ ఎంసిసిపై పలు సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలకు, ఫ్లెక్సీ మరియు పబ్లిసిటికి సంబంధించి, ఎలక్షన్ అనుమతులు అన్ని ఎన్నికల సంఘం యొక్క ఆదేశాలకు లోబడి విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంసిసి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ.1.66 లక్షలు

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ రామ మోహనరావు మాట్లాడుతూ 41 రోజులకు గాను (ది.8-2-2024 నుండి 21-3-2024 వరకు) రూ.1,66,797/-లు దేవస్థానానికి ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డివిజనల్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ చల్లా ఉదయబాబు నాయుడు, కాండ్రకోట శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థాన ఇఓ టి.వి.సూర్యనారాయణ, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,ఆసాదులురాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, గ్రామస్థులు, భక్తమండలి సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.